RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 270 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

ఆదివారం 2 జూన్ 2024

# కూటమికే



# 'జై' కొట్టిన ఎగ్జిట్ పోల్స్..!

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 1:**

ఏపీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసి దాదాపు ఇరవై రోజులు కావొస్తున్నది. ఎన్నికలు ముగిసిన నాటి నుంచి మేమే అధికారంలోకి వస్తున్నామని తెలుగుదేశం, వైసీపీ నేతలు చెబుతున్నారు. మరోసారి జగన్ సీఎం అవుతారని వైసీపీ నేతలు చెబుతున్నప్పటికీ.. పోలింగ్ సరళిని చూస్తే అలాంటి పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని మరిచి కేవలం కక్షపూరిత రాజకీయాలకే పరిమితం కావటంతో ప్రజలు విసిగిపోయారు. దీంతో గతంలో ఎప్పుడూ లేని స్థాయిలో ఓటర్లు భారీగా తరలి వచ్చితమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను స్పష్టం చేశారు.

అర్ధరాత్రి 2గంటల వరకు దాదాపు 300 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కొనసాగిందంటే వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. సర్వే సంస్థలు సైతం అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో సర్వే సంస్థలన్నీ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఆ ఎగ్జిట్ పోల్ సర్వే స్పష్టమైన మెజార్టీతో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పడం జరిగింది.




ఏపీలోని 175 నియోజకవర్గాల్లోనూ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ను చాణక్య స్ట్రాటజీస్ సర్వే సంస్థ శనివారం సాయంత్రం విడుదల చేసింది. ఈ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధిస్తుంది. తెలుగుదేశం కూటమికి కూటమికి 52శాతం ఓట్లు, వైసీపీకి 43శాతం ఓట్లు, కాంగ్రెస్ పార్టీకి 2.50శాతం, ఇతరులకు 2.50 శాతం ఓట్లు వస్తాయని చాణక్య స్ట్రటజీస్ ఎగ్జిట్ పోల్ తేల్చింది. ఏపీలోని 13 ఉమ్మడి జిల్లాల్లో తెలుగుదేశం కూటమికే అత్యధిక సీట్లు వస్తాయని తేలింది.

మొత్తం 175 స్థానాల్లో తెలుగుదేశం కూటమికి 114 నుంచి 125 సీట్లు, వైసీపీకి 39 నుంచి 49 స్థానాలు, ఇతరులకు ఒక స్థానం వస్తుందని పేర్కొంది. లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం కూటమికి 17 నుంచి 18 , వైసీపీకి 6 నుంచి 7 స్థానాలు వస్తాయని తేల్చింది. అరకు, నంద్యాల, కడప, తిరుపతి, రాజంపేట, చిత్తూరు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని, విజయనగరం పార్లమెంట్ స్థానంలో ఇరు పార్టీల మధ్య హోరాహరీ పోరు జరిగిందనీ చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ తేల్చింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ వారి ఓటు బ్యాంకు కేవలం 3శాతంలోపే ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ షర్మిల ప్రభావం పెద్దగా లేనప్పటికీ..

కడప పార్లమెంట్ స్థానంలో మాత్రం గట్టి పోటీ ఇచ్చారని చాణక్య స్ట్రాటజీస్ పేర్కొంది. 2019 ఎన్నికల్లో టీడీపీకి 40శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీకి 47శాతం ఓట్లు పోలయ్యాయి. 2019 ఎన్నికల్లో వైసీపీకి 50శాతం ఓట్లు పోలవగా..

ప్రస్తుతం 43శాతం మాత్రమే ఓట్లు పోలయ్యాయి. తెలుగుదేశం పార్టీకి జనసేన, బీజేపీకూడా తోడుకావడంతో కూటమికి 52శాతం పోలయినట్లు చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ పేర్కొంది. ప్రస్తుత ఎన్నికల్లో కీలకంగా భావిస్తున్న కుప్పం, పిఠాపురం, హిందపూరం, మంగళగిరి నియోజకవర్గాల్లో చంద్రబాబు, పవన్ కల్యాన్, బాలకృష్ణ, నారా లోకేశ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం తధ్యమని ఈ ఎగ్జిట్ పోల్ తేల్చి చెప్పింది. ఉమ్మడి జిల్లాల వారిగా తెలుగుదేశం, వైసీపీ లు గెలుచుకునే సీట్ల చాణక్య ఎగ్జిట్ పోల్ ప్రకారం ఇలా ఉన్నాయి.

వైసీపీ ఓటమికి, తెలుగుదేశం కూటమి విజయానకి కారణాలేమిటన్నది పరిశీలిస్తే వైసీపీ ఓటమికి ప్రధాన కారణం ఏపీ రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారనే అపవాదు. గత ఎన్నికల సమయంలో అమరావతిని రాజధానిగా కొనసాగిస్తానని ప్రతిపక్షం నేత హోదాలో జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.

మిగతా 2లో



## పోస్టల్ బ్యాలట్లపై వైసీపీకి షాక్..

### కేసును కొట్టేసిన హైకోర్టు..!

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 1:**

ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ మొత్తం వైసీపీకి వ్యతిరేకంగా వచ్చాయి. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా పోస్టల్ బ్యాలెట్ల విషయంలో కూడా జగన్ పార్టీకి షాక్ తగిలింది. పోస్టల్ బ్యాలెట్ల అంశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టేసింది. సీఈసీ ఉత్తర్వులలో జోక్యం చేసుకోలేమని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఏపీలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు సమయంలో ఓటరు డిక్లరేషన్‌కి సంబంధించిన 'ఫారం - 13' మీద అటెస్టింగ్ అధికారి పేరు, హోదా, సీల్ లేకపోయినా పర్లేదు. ఆ అధికారం సంతకం వుంటే చాలు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేస్తూ ఈసీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వైసీపీ ఏపీ హైకోర్టులో దావా వేసింది. పిటిషనర్ వాదనలు విన్న హైకోర్టు గతంలో పలు సందర్భాల్లో ఇచ్చిన కోర్టు తీర్పులను ఉదహరిస్తూ, వైసీపీ పిటిషన్‌ని కొట్టేసింది.

## కన్యాకుమారిలో ముగిసిన ప్రధాని మోదీ ధ్యానం..!



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 1:**

గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగియగానే కన్యాకుమారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదలుపెట్టిన మెడిటేషన్ ఇవాళ మధ్యాహ్నంతో ముగిసింది. మొత్తంగా 45 గంటల పాటు ఆయన వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానముద్రలో గడిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక పర్యటన కోసం కన్యాకుమారిలో ఉన్నారు. హిందూ తత్వవేత్త స్వామి వివేకానందకు 'భారత్ మాత' గురించి దైవ దర్శనం లభించిందని విశ్వసించే ధ్యాన్ మండపం వద్ద ధ్యానం చేస్తున్నారు .

ఇదిలా ఉండగా, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ శనివారం కన్యాకుమారిలో మోదీ ఆధ్యాత్మిక కార్యకలాపాలను కేవలం 'ఫోటో షూట్‌లు' అని కొట్టిపారేశారు. "మోదీ జీ ధ్యానం చేయడం లేదు, ఫోటో షూట్‌లు మాత్రమే జరుగుతున్నాయి, ఫోటో షూట్ ముగిసిన తర్వాత వారు తిరిగి వస్తారు" అని తేజస్వి యాదవ్ అన్నారు. మోడీ గురువారం, మే 30, నాడు కన్యాకుమారి చేరుకున్నారు. పురాణాల ప్రకారం, పార్వతి దేవి కూడా శివుని కోసం వేచి ఉన్న ప్రదేశంలో ఒక పాదంపై ధ్యానం చేసింది. ఇది భారతదేశానికి దక్షిణాన ఉంది. భారతదేశ తూర్పు మరియు పశ్చిమ తీరప్రాంతాలు కలిసే ప్రదేశం ఇది.

మిగతా 2లో

## పోలీస్ శాఖకు గుణపాఠంగా.. ఏబీ జీవితం.!



2లో

## ఎగ్జిట్ పోల్స్ వైసిపికి అనుకూలంగా ఉన్నాయి.!



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 01: దేశంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. దీంతో ఓటర్ల నాడీ ఎలా ఉందో తెలుసుకున్న పలు ప్రైవేట్ సంస్థలు, మీడియా ఛానెళ్లు ఎగ్జి పోల్స్ అంచనాలను వెల్లడించాయి. ఈ క్రమంలోనే ఏపీలోనే 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఏ పార్టీ గెలిచే అవకాశం ఉందో ఎగ్జిట్స్ పోల్స్‌లో వివరించాయి. అయితే, ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది ఎగ్జిట్ పోల్స్ ద్వారా ఒక స్పష్టమైన క్లారిటీ రాలేదు. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అధికార వైసీపీ, ఎన్డీఏ కూటమికి ఫిఫ్టీ ఫిఫ్టీ చాన్సెస్ ఉన్నాయని అంచనాలు వెల్లడించాయి. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఏ పార్టీ అధికారం దక్కించుకుంటుందనే దానిపై ఎగ్జిట్ పోల్స్ ద్వారా స్పష్టమైన అవగాహన రాలేదు. ఈ క్రమంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. ఓ మీడియా చానెల్ ప్రతినిధితో సజ్జల మాట్లాడుతూ.. ఎగ్జిట్ పోల్స్ ట్రెండ్స్ వైసీపీకి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. పాజిటివ్ అజెండా ఎన్నికల్లో వైసీపీకి కలిసి వచ్చిందని అభిప్రాయపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, దీంతో భారీ స్థాయిలో మహిళలు మరోసారి వైసీపీని ఆదరించారన్నారు. విపక్షాలు కూటమిగా వచ్చాయని.. సొంతంగా పోటీ చేసే ధైర్యం కూడా చేయలేదని ఎద్దేవా చేశారు.

# జూన్ 2న ఏపీలోకి.. జూన్10 తెలంగాణలోకి

# రుతుపవనాల రాక



ఆంధ్రప్రదేశ్ అమరావతి జూన్ 01:
నైరుతి రుతుపవనాలు చురుగ్గా విస్తరిస్తున్నాయి. 2, 3 రోజుల్లో మరింత విస్తరించేందుకు అనుకూల అవకాశాలు ఉన్నాయంటూ విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. జూన్ 2 నుంచి ఏపీలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.జూన్ 2 నుంచి ఏపీలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఏపీలో రెండు రోజుల పాటు పొడి వాతావరణం ఉంటుందని.. దక్షిణ కోస్తాలో వడగాలులు వీస్తాయని.. అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు.ఇప్పటికే కేరళ తీరాన్ని తాకిన నైరుతీ రుతుపవనాలు చాలా చురుగ్గా ముందుకు విస్తరిస్తున్నాయి. రుతుపవనాల ప్రభావంతో భారీ మేఘాలు కమ్ముకుని భారత భూభాగంలో అక్కడక్కడ భారీ వర్షాలు అందుకుంటున్నాయి.మరో రెండు రోజుల్లో ఏపీలో ఋతుపవనాలు విస్తరించే ఛాన్స్ బలంగా ఉందని చెప్పారు వాతావరణశాఖ అధికారులు. అన్ని అనుకూలిస్తే .. జూన్ ఫస్ట్ వీక్‌లోనే రాయలసీమలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నారు.
మరోవైపు తెలంగాణ రైతులకు హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. జూన్ 10లోగా నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.
జూన్ 11 వరకు రాష్ట్రమంతటా విస్తరిస్తాయని వెల్లడించారు. జూన్ 1 నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేరొన్నారు.

# కూటమికే 'జై' కొట్టిన ఎగ్జిట్ పోల్స్..!

(మొదటి పేజి తరువాయి)
కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత అమరాతి రాజధానిని విస్మరించి మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు కాలం గడిపేశారు. విశాఖ కేంద్రంగా రాజధాని ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ.. విశాఖ నగరంతో పాటు జిల్లాలో భూ కబ్జాలు పెరిగిపోయాయి. దీంతో ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై కొంత వ్యతిరేకతతో ఉన్నారు.పట్టణ ప్రాంతాల్లో మెజార్టీ ఓటర్లు తెలుగుదేశం కూటమికి, గ్రామీణ ప్రాంతాల్లో మెజార్టీ ఓటర్లు వైసీపీకి ఓట్లు వేసినట్లు సర్వేలో తేలింది.పట్టణ ప్రాంతాల్లో ప్రజలు తెలుగుదేశం కూటమికి అనుకూలంగా మారడానికి జగన్ హయాంలో జీరో అభివృద్ధి ఒకటి. ఏపీలో ఎలాంటి పరిశ్రమలు రాకపోవటంతో ఉపాధికోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారు. – పోలింగ్ కు రెండు రోజుల ముందే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు సహా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో ఓటర్లు ఏపీకి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.
వీరిలో 80శాతంకుపైగా తెలుగుదేశం అనుకూల ఓటర్లే. – వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు కేవలం దిగువ మధ్య తరగతి ప్రజలపై మాత్రమే ప్రభావితం చూపిస్తున్నాయి. ఈ వర్గం ఓట్లు ఎక్కువగా రూరల్ ప్రాంతాల్లోనే ఉన్నాయి. పల్లెల్లో వృద్ధులు, పెన్షన్ దారులు ఎక్కువగా వైసీపీ వైపు మొగ్గుచూపగా..
పల్లెల్లో విద్యావంతులు, పట్టణ ప్రాంతాల ఓటర్లు అధికంగా తెలుగుదేశం కూటమికి మద్దతుగా నిలిచారు. – నిరుద్యోగులు సైతం కూటమి వైపు మొగ్గుచూపారు. దీనికి కారణం.. ప్రతీయేటా జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట అమలు కాలేదని నిరుద్యోగులు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు.
ఇదేసమయంలో కూటమి అధికారంలోకి వస్తే



నిరుద్యోగ భృతి వస్తుందని బలంగా నమ్ముతున్నారు. దీంతో 90శాతం మంది నిరుద్యోగులు కూటమివైపే మొగ్గుచూపారు. కూటమి అధికారంలోకి వస్తే ఉపాధి దొరుకుతుందని నిరుద్యోగులు నమ్ముతున్నారు. – తెలుగుదేశం సూపర్ సిక్స్ మేనిఫెస్టోకు క్షేత్ర స్థాయిలో మంచి ఫలితమే వచ్చింది.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో తెలుగుదేశం నేతలు విజయవంతం అయ్యారు.వైసీపీ ప్రభుత్వం ఓటమికి మరో ప్రధాన కారణం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. దీనికితోడు పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటోలు ఉండటాన్ని వైసీపీ నేతలు కూడా తప్పుబట్టారు.ఈ అంశంపై ప్రజలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూమిపై మీ హక్కు ఏమిటని నిలదీశారు. దీనికితోడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కు నేనుకూడా బాధితుడినే అంటూ కొందరు ప్రముఖులు బహిరంగంగా చెప్పడంతో ప్రజల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై భయాందోళనలు నెలకొన్నాయి. పట్టాదారు పాసు పుస్తకంపై జగన్ ఫొటో ఉండటం ఏమిటని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రశ్నించారు.
నంద్యాల సభలో పాసు పుస్తకాన్ని చింపేశారు. ఇది ఓటర్లను, ముఖ్యంగా రైతులను బాగా ఆకర్షించింది. అధికారంలోకిరాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే రెండో సంతకం అని చంద్రబాబు చెప్పడంతో రైతులు అధికశాతం మంది కూటమివైపు మొగ్గుచూపారు. కొత్తగా ఓటుహక్కు పొందిన యువతుల్లో 70శాతం మంది తెలుగుదేశం కూటమికే అనుకూలంగా ఓటు వేశారు.
యువకుల్లో 60శాతం మంది కూటమికి అనుకూలంగా ఓటు వేశారు.ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారులు ఈ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారు. వీరిలో అధికశాతం మంది ఓటర్లు కూటమివైపు మొగ్గుచూపారు. ఈసారి 4.30లక్షలకుపైగా పోస్టల్ ఓట్లు పోలయ్యాయి. మెజార్టీ శాతం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తెలుగుదేశం కూటమికే పడినట్లు ఎగ్జిట్ పోల్ తేల్చింది.

# గాజులపల్లి గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం

## -జంకుతున్న జనం, ద్విచక్ర వాహనదారులు

## -గాయాలపాలైన ద్విచక్ర వాహనదారులు.

## -కుక్కల బెడద నుంచి రక్షించండి



ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 01:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని వీధి కుక్కలు స్వైర విహారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పరిధిలోని ఏ రోడ్డులో చూసిన కుక్కలు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. రాత్రిపూట ద్విచక్ర వాహనదారుల వెంటపడి మరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారి యందు ప్రయాణించే ద్విచక్ర వాహన దారులను వెంబడించేటప్పుడు, వారు తప్పించుకునే ప్రయత్నంలో, అదుపుతప్పి కిందపడి గాయాలైన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి సమయాలలో కుక్కలు సంచరిస్తూ వచ్చి పోయే వాహన దారులు,పాదచారులు వెంట పడి గాయపరుస్తున్నాయని, వీటి ఆగడాలకు హద్దు, ఆదుపు లేకుండా పోతున్నాయన్నారు.రాత్రివేళ అత్యవసర పనులపై బయటకు రావాలంటే, భయాందోళనకు గురి కావలసి వస్తుందని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఏదైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

# పోలీస్ శాఖకు గుణపాఠంగా మారిన.. ఏబీ జీవితం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 01:



పోలీస్ శాఖలో ఎవరైనా రిటైర్మెంట్ తీసుకుంటే వారికిచ్చే గౌరవం అంతా ఇంతా కాదు. తోటి సిబ్బంది, అధికారులు గౌరవప్రదమైన వీడ్కోలు చెబుతారు.కానిస్టేబుల్ అయినా, ఎస్సై అయినా, ఆ పై స్థాయి అధికారి అయినా ఒకే రకంగా ట్రీట్ చేస్తారు. స్వయంగా పదవీ విరమణ పొందిన అధికారిని ఇంటికి తీసుకెళ్తారు.ఆత్మీయ సత్కారం చేస్తారు.సొంత డబ్బులతో విందు ఏర్పాటు చేస్తారు.కానీ ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో కనీస గౌరవం ఇవ్వలేదు. కనీసం ఆయనకు శుభాకాంక్షలు చెప్పేవారు కూడా లేకుండా పోయారు.అయితే ఈ పరిస్థితికి వైసీపీ సర్కార్ కారణమని పోలీస్ శాఖలో బలమైన చర్చ నడుస్తోంది.పోలీస్ శాఖలో ఇప్పటివరకు ఒక సంప్రదాయం నడిచేది. డిపార్ట్మెంట్లో ఎవరైనా పదవీ విరమణ పొందితే.. ప్రత్యేకంగా ఒక వాహనాన్ని అలంకరిస్తారు. ఆ వాహనానికి తాళ్లు కట్టి.. స్థాయిని బట్టి కిందిస్థాయి సిబ్బంది లాగుతూ ఆయన ఇంటికి తీసుకెళ్తారు. అక్కడే ఆత్మీయ సభను ఏర్పాటు చేస్తారు. అనంతరం అధికారులు, సిబ్బంది సామూహిక విందు చేస్తారు. కానీ ఏబీ వెంకటేశ్వరరావు విషయంలో ఇవేవీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆయన కింద వేలాదిమంది సిబ్బంది పనిచేశారు.కీలక కేసులు చేదించి ఆయనతో అభినందనలు అందుకున్న వారు కూడా ఉన్నారు.ఆయన సహచరుల గురించి చెప్పనవసరం లేదు. కానీ ఒక్క ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమల తప్పించి.. ఆయనతో పనిచేసిన ఏ ఒక్క అధికారి వచ్చి శుభాకాంక్షలు తెలపలేదు. ఒక అయిదారుగురు సిబ్బంది వచ్చి భుజాలపై ఎత్తుకొని మాత్రమే సాగనంపారు.అయితే పోలీస్ శాఖలో ఏబీ వెంకటేశ్వరరావుకు జరిగిన అవమానం ఒక గుణపాఠమే. గత ఐదు సంవత్సరాలుగా ఏబీ వెంకటేశ్వరరావును వైసీపీ సర్కారు వెంటాడింది. న్యాయస్థానాలు, క్యాట్ ఆదేశాలను సైతం తుంగలో తొక్కింది. చివరకు ఏబీ వెంకటేశ్వరరావును ఎవరెవరు కలుస్తున్నారో నిఘా పెట్టింది. ఈ కారణంగానే ఆయనను కలిసేందుకు ఏ పోలీస్ అధికారి ఆసక్తి చూపలేదు. ఒకవేళ ఆయనపై అభిమానం ఉన్నా.. కలిసిన తరువాత ఎదురయ్యే పరిణామాలు వారికి తెలుసు. అందుకే ఏబీ వెంకటేశ్వరరావుకు అవమానకర రీతిలో వీడ్కోలు జరిగింది. అయితే గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ సర్కార్ పై మొండి పట్టుదలతో పోరాడారు వెంకటేశ్వరరావు. చివరకు అనుకున్నది సాధించారు. పోలీస్ డ్రెస్ లోనే పదవీ విరమణ పొందారు. అంతకంటే గౌరవం ఇంకా ఏమి ఉంటుందని.. ప్రభుత్వం ఎంత అగౌరవపరిచినా.. ఆత్మవిశ్వాసంతో అడుగు వేశానని ఏబి వెంకటేశ్వరరావు భావోద్వేగంతో ప్రకటన చేశారు. మొత్తానికైతే ఏబి వెంకటేశ్వరరావు ఉదంతం పోలీస్ శాఖకు ఒక గుణపాఠమే.

# జగన్ చిత్తుగా ఓడిపోతున్నారు.



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 1:**
ఏపీ ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి చిత్తుగా ఓడిపోతున్నారని జోస్యం తెలిపారు సీపీఐ నారాయణ. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు చేయని పాపాలంటూ లేవని, కాబట్టి ప్రజలందరూ కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని తెలిపారు.ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయే పరిస్థితులో ఉందన్న నారాయణ.. అయితే అధికారులను నమ్మించేందుకు విశాఖలో ప్రమాణస్వీకారం అంటూ హడావిడి చేస్తున్నారని అన్నారు. విశాఖపట్నం హొటల్స్ గదులు ముందస్తు బుకింగ్‌తో నిండిపోయాయని వార్తలు వస్తున్నాయన్న నారాయణ.. తాను హొటల్స్‌కు ఫోన్ చేస్తే అలాంటిదేమీ లేదని తేలిందన్నారు.
కౌంటింగ్ గురించి కూడా వైసీపీ నేతలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని.. ఇవన్నీ చూస్తే వైసీపీ ఓడిపోతోందని తెలుస్తోందన్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై రాజకీయంగా కక్ష పెంచుకున్నజగన్ ఆయనను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీవీకి విధులు కేటాయించాలని సీఎస్ జవహర్‌రెడ్డికి తాను లేఖ రాశానని, పదవీ విరమణ రోజు ఆయనకు పోస్టింగ్ ఇవ్వడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. కేంద్రంలో బీజేపీకి 400 స్థానాలు రావని, ఎన్డీయేకు తగిన మద్దతు రాకపోతే ఆ కూటమి నుంచి బయటికి వచ్చే మొదటి వ్యక్తి చంద్రబాబేనని జోస్యం చెప్పారు.

# కన్యాకుమారిలో ముగిసిన ప్రధాని మోదీ ధ్యానం..!

**(మొదటి పేజి తరువాయి)**
ఇది హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రం కలిసే ప్రదేశం కూడా. కన్యాకుమారి వెళ్లడం ద్వారా మోదీ దేశ సమైక్యతను చాటుతున్నారు.
జూన్ 1న జరగనున్న 2024 లోక్‌సభ ఎన్నికల చివరి, ఏడవ దశ కోసం పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో మోదీ తన ఎన్నికల ప్రచారాన్ని గురువారం ముగించారు.
మోదీ 75 రోజుల్లో ర్యాలీలు, రోడ్‌షోలతో సహా దాదాపు 206 ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ వార్తలు, మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో దాదాపు 80 ఇంటర్వ్యూలు కూడా చేశారు. ఎన్నికల ప్రచారం ముగిశాక ప్రధాని ఆధ్యాత్మిక యాత్రలకు శ్రీకారం చుట్టారు. 2019లో కేదార్‌నాథ్, 2014లో శివాజీ ప్రతాప్‌గఢ్‌ను సందర్శించారు.543 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు.!

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 01:**
ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై అలా ఫిర్యాదు అందిందో లేదో, ఇలా కేసు నమోదు కావడం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఐదేళ్లుగా వ్యవస్థలన్నింటిని కనుసైగలతో శాసించిన సజ్జలపై కేసు.అదీ క్రిమినల్ కేసు నమోదు చేయడం ధైర్యంతో కూడుకున్న పనే. మరి పోలీసులకు ఆ ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది అనేదే ఇప్పుడు ఏపీలో బిగ్ డిబేట్.
జగన్ రెడ్డి సీఎం అయ్యాక సజ్జలే అన్ని తానై నడిపించారనేది ఓపెన్ సీక్రెట్. శాఖ ఏదైనా సుప్రీమో సజ్జలేనని%ొ% ప్రధానంగా పోలీసు శాఖ ఆయన అదుపాజ్ఞలో నడిచిందనే ఆరోపణలు ఉన్నాయి. జగన్ సైతం ఆయనకు ఇచ్చే ప్రాధాన్యతను చూసి మంత్రులు



సజ్జల పెత్తనంపై ఫిర్యాదు చేసేందుకు వెనుకాడే వారనే టాక్ ఉండనే ఉంది. పోస్టింగులు, బదిలీలు అన్నీ ఆయన ఆదేశాల మేరకే జరిగేవని విమర్శలను మూటగట్టుకున్నారు.అందుకే సజ్జల అనుచిత వ్యాఖ్యలు బహిరంగంగా చేసినా పోలీసులు చూసి చూడనట్టు వదిలేశారు. సజ్జలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా లైట్ తీసుకునేవాళ్ళు. కానీ, తాజాగా ఓ అంతర్గత సమావేశంలో సజ్జల చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయగానే క్రిమినల్ కేసు నమోదు చేయడం చూసి విపక్ష నేతలు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు.
సజ్జలపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు సంకోచించకుండా నిర్ణయం తీసుకున్నారంటే, వైసీపీ ఓడుతుందని పోలీసులు అంచనాకు వచ్చారని%ొ% ఇది వైసీపీ పతనానికి సంకేతమని అభివర్ణిస్తున్నారు రాజకీయ పరిశీలకులు.

# ఎన్నికల కౌంటింగ్ వేళ వివిద రాజకీయ పార్టీలు,ప్రజలు పాటించవలసిన నియమ నిభందనలు

## -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 01:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి నేడు నంద్యాల జిల్లా కలెక్టర్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా వివిద రాజకీయ పార్టీలు,ప్రజలు పాటించవలసిన నియమ నిభందనల గురించి వివరించడం జరిగింది.

1).ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్దకు ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు మినహా ఇతరులు ఎవ్వరూ రావడానికి అనుమతి లేదు.

2). ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ మరియు 30 పోలీసు ఆక్ట్ అమలులో ఉంటుంది.

3).కౌంటింగ్ రోజు కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది కళాశాల లోపలికి వచ్చు ప్రతి ఒక్కరిని తనిఖీ చేస్తారు. కావున అభ్యర్థులు వారి ఏజంట్లు అర్ఓ మరియు కలెక్టర్ ధృవీకరణ పత్రంతో పాటు ఏదైనా గుర్తింపు కార్డులను మీ వెంట తెచ్చుకోవాలి.లేనిచో లోపలికి అనుమతించడం జరుగదు.

4).ఎన్నికల కౌంటింగ్ కు వచ్చేవారు మొబైల్స్ ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు మరియు అగ్గిపెట్టెలు సిగరెట్లు ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకూడదు.

5).ఏజెంట్లు ఒక్కసారి కౌంటింగ్ కేంద్రం లోపలికి వెళ్లిన తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు బయటకు వెళ్లడానికి వీలు లేదు ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే ముందుగానే వాటికి సంబంధించిన మందులు వెంట తెచ్చుకోవాలి.

6).ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, క్రాకర్స్ (టపాకాయలు) కాల్చుటకు అనుమతిలేదు.

7).టపాసులు మరియు ఇతర పేలుడు పదార్థాలను ఎక్కడ కూడా నిలువ ఉంచుకోకూడదు. నిభందనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

8).మీ నియోజకవర్గము నుండి ఏజెంట్లు తప్ప మిగిలిన వారు ఎవరు కూడా మండలం కేంద్రం కు కానీ, నియోజకవర్గ కేంద్రానికి కానీ, జిల్లా కేంద్రానికి కానీ మరియు కౌంటింగ్ కేంద్రం వద్ద కానీ తీసుకొని రాకూడదు.



9).సోషల్ మీడియాలో వచ్చే ఊహాజనిత వార్తలను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో వాటికి స్పందించరాదు, మరియు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు మరియు పోస్టులు పెట్టి ఏదైనా గొడవలకు కారణమైతే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుంది.

పార్కింగ్ వివరాలు ఆర్ జి యం హాస్టల్ క్యాంపస్ ఇందులో కౌంటింగ్ కు హాజరు అయ్యే అధికారులు మరియు సిబ్బంది,మీడియా మిత్రులకు చెందిన వాహనాలు మాత్రమే అనుమతించబడును.

**కేశవరెడ్డి స్కూల్**
ఇందులో శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ, నందికొట్కూర్ నియోజకవర్గాలకు సంబంధించిన వారి వాహనాలు పార్టీలు వారిగా నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి .

**బీసీ వెల్ఫేర్ స్కూల్**
ఇందులో డోన్,బనగానపల్లి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీకి సంబందించిన వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి.

**ఎస్టీ వెల్ఫేర్ స్కూల్**
ఇందులో డోన్,బనగానపల్లి నియోజకవర్గానికి వైయస్సార్సీపి పార్టీకి సంబందించిన వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి.పై నిభందనలను ఎవ్వరూ ఉల్లంఘించరాదు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలవద్ద ఎస్పీ ,ఒక అదనపు డీఎస్పీ లు -4,CI లు -23,SI లు 35, ASI/HCలు-68,PCలు-133,HGలు-101 మంది విదులలో ఉంటారు.వీరు కాక స్పెషల్ ఏపీ ఎస్పీ బీఎస్పీ సిబ్బంది కూడా విదులలో ఉంటారు.మరియు జిల్లాలోని 75 సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు పికెట్ లు ఏర్పాటు చెయ్యడం జరిగింది.ప్రతి పోలీసు స్టేషన్ పరిదిలో పెట్రోలింగ్ పార్టీలను క్యూఆర్టి లను,స్పెషల్ పార్టీ టీం లను ఏర్పాటు చెయ్యడం జరిగింది.పార్టీ కార్యాలయాలవద్ద, ప్రదాన పార్టీ అభ్యర్థుల ఇళ్ల వద్ద పోలీసు భద్రత ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వచ్చే మార్గాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగింది ఆర్జీఎం,శాంతిరామ్ ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ప్రాంతం మొత్తం కౌంటింగ్ వరకు రెడ్ జోన్ గా ఏర్పాటు చెయ్యడం జరిగింది కావున ఎవ్వరూ డ్రోన్ లను ఎగురవేయ్యారాదు.నిభందనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# అందరికీ మంచి జరగాలని ఆంజనేయ స్వామికి పూజ చేసిన బైరెడ్డి శబరి

## -ప్రజల బాగుకోరే టీడీపీ ప్రభుత్వం రాబోతుంది.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 01:
ప్రజలందరికి మంచి జరగాలని శ్రీఆంజనేయస్వామికి పూజలు చేశామని, ప్రజల బాగుకోరే టీడీపీ ప్రభుత్వం రాబోతుందని నంద్యాల టీడీపీఎంపి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పురాతన శ్రీఆంజనేయ కోదండ రామస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవ పూజల్లో డా. బైరెడ్డి శబరి పాల్గొని స్వామి వారికీ విశేషపూజలు నిర్వహించారు.

శ్రీఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పాలకగా, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బయ్యశర్మ అలంకార శ్రీఆంజనేయస్వామికి, మూలవిరాట్ శ్రీఆంజనేయస్వామికి, ఆలయ ప్రాంగణంలోని శ్రీకోదండరామస్వామి, శ్రీరాఘవేంద్రస్వామి, కోరిన కోర్కెలు తీర్చే బిల్వ



వృక్షం, శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారికి బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. అర్చన, హారతి, విశేష పూజలు చేసి అర్చకులు శబరిని ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ఆమె ఆలయప్రాంగణంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా శ్రీఆంజనేయస్వామి దీవించాలని హనుమాన్ జయంతి సందర్భంగా విశేష పూజలు చేశామని, రాబోవు టీడీపీ ప్రభుత్వం పేదరికం లేని సమాజం కోసం పనిచేస్తుందన్నారు. నిరుద్యోగ సమస్య



పరిష్కారం కోసం పనిచేస్తుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి టీడీపీ పాలన ఉండబోతుందని శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పూజలలో టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఉప్పరి అజయ్, బొల్లెద్దుల సురేష్, బీజేపీ నాయకులు మేడా మురళీ, ఇమనాథ్, రాధాకృష్ణ, రఘురామ్, చింతలపల్లి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో పని చేసి పదవి విరమణ పొందడం అభినందనీయం

## -ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ తమ శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్ష. -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 01:
నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు యూనిట్ లో ఎం ఏ సుభాన్ హెచ్ జి 163 హోంగార్డ్ గా 1988 సంవత్సరంలో విధులలో చేరి సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి పదవి వీరమణ పొందడం అభినందనీయమని, ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించడం ఎంతో గొప్పదని, మనమంతా ఒకే పోలీసు కుటుంబమని, మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ గడపాలని, , పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చుని, ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తానని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేస్తూ నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

# "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 01:
రాయలసీమ అభివృద్ధి అంశాలపై" నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో మేధోమధనం జరిగింది. ఈ సందర్భంగా "రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలను" నూతన ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెయిల్ ద్వారా సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి శనివారం లేఖ పంపారు.

అక్టోబర్ 4, 2023 న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ వలన రాయలసీమ సాగునీటి హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని తెలిసిన కూడా ఈ అంశాలు తమకు సంబంధమే లేనట్లుగా పాలకులు, ప్రధాన ప్రతిపక్షం వ్యవహరించడం పట్ల సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి.రాయలసీమ హక్కులు, ఆశలు, ఆకాంక్షల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోన్న ప్రభుత్వం వైఖరి పట్ల రాయలసీమ సమాజం ఆందోళనలో వుందని, నూతనంగా కొలువు తీరే ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని రాయలసీమ ప్రజా సంఘాలు ఆకాంక్షిస్తున్నాయని ఈ విషయాన్ని నూతనంగా ఏర్పడే ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు తీసుకునిపోవాలని లేఖలో కోరారు.



జూన్ 10, 2024 న నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 8 వ వార్షికోత్సవంలో రాయలసీమ ప్రజాసంఘాలతో విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో రాయలసీమ సమగ్రాభివృద్ధిపై రూపొందే నివేదికను మీకు మరియు నూతనంగా ఏర్పడే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారికి స్వయంగా అందచేయడానికి, చర్చించడానికి తమరు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పేద ముస్లిం వధువు కు పెళ్లికి టేకు మంచం బహూకరణ



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 01:
మాసూల్దార్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ, నంద్యాల వారి ఆధ్వర్యంలో పేద ముస్లిం వధువు పెళ్లికి టేకు మంచాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ జగజ్జననినగర్ కు చెందిన పేద ముస్లిం వధువు కు పెళ్లి కానుకగా టేకు మంచం బహుకరించడం జరిగిందని, అలాగె ఫరూక్ నగర్ కు చెందిన వధువుకు 2 టిక్కిల బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. పేదల వివాహాలకు తన వంతు సాయంగా సేవా కార్యక్రమం చెయ్యడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమనికి అతిథులుగామాసూల్దార్ ఎంపవర్మెంట్ సొసైటీ అధ్యక్షులు యస్ యండి ఫరూక్ పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ తమ సొంత ఖర్చులతో ఎవరైనా భీదవారు మాకు సంప్రదిస్తే మా సాయశక్తుల సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో 34 వా వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మొహమ్మద్ రఫీ, ఆఫ్జల్ , మనిష్ తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి పిటిషన్ ను విచారించిన హైకోర్టు... సీఐ నారాయణస్వామిపై వేటు

### పల్నాడు జిల్లాలో పోలింగ్ రోజున అల్లర్లు సీఐ నారాయణస్వామి శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమయ్యాడన్న పిన్నెల్లి?

**అమరావతి ఆంధ్ర ప్రగతి జూన్ 1:**
ఇటీవల పోలింగ్ నేపథ్యంలో కారంపూడి సీఐ నారాయణస్వామి తనపై తప్పుడు కేసులు నమోదు




చేశాడంటూ మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. శాంతిభద్రతలు కాపాడడంలో సీఐ విఫలమయ్యాడని ఆరోపించారు. పిన్నెల్లి పిటిషన్ పై నేడు విచారణ చేపట్టి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీఐ నారాయణస్వామిని విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.ఏపీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా సీఐ నారాయణస్వామిని విధుల నుంచి తప్పించారు. అంతేకాదు, సీఐపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ముఖేశ్ కుమార్ మీనా సిట్ విచారణకు ఆదేశించారు. నిర్దిష్ట ఆధారాలతో ఫిర్యాదు చేస్తే ఏ అధికారిపై అయినా విచారణ జరుపుతామని మీనా స్పష్టం చేశారు

# చెంచు కాలనీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన అధికారులు

## -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ .



ఆంధ్రప్రదేశ్ వెలుగోడు జూన్ 01:
వెలుగోడు పట్టణం లో వున్న చెంచు కాలనిలో సమస్యలు కోకొల్లలుగా వున్న వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమైయ్యారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు. వెలుగోడు పట్టణంలో చెంచుకాలానిలో నిర్వహించిన సమావేశం లో రవిరాజ్ మాట్లాడుతూ.. కాలనిలో మురికి కాల్వలు మంచినీటి కోలాయి లు విధిలైట్లు సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న చెవిటి వాడి ముందు శంఖం వూదిన చందంగా తయారయ్యారని ఆయన ఆరోపించారు అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా కాలనిలో సమస్యలు పరిష్కరించాలని లేని తరుణం లో సంబంధించిన కార్యాలయం ముందు ఆందోళనలు నిర్వహిస్థామని వారు హెచ్చరించారు. ఈ సమావేశం లో భూదేవి పాపులమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపుకు.... సర్వం సన్నద్ధం

**-హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

**-పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 01:
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఈ నెల 4న నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి మీడియా విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్జిఎం ఇంజనీరింగ్ కాలేజీలో నందికొట్కూరు, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గాలు, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీలో నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు, ఫార్మసీ కాలేజీలో డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ నెల 4వ తేదీ ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం అరగంటకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు జారీ చేసిన పాసులు తీసుకొని గంట ముందు వచ్చేలా రెండు పర్యాయాలు సమావేశం నిర్వహించి తెలియజేశామన్నారు. మొదటి రాండ్మైజేషన్ పూర్తయిన కౌంటింగ్ సిబ్బందికి మొదటి ధపా శిక్షణ ఇచ్చామని, ఈనెల 3వ తేదీ రెండవ రాండ్మైజేషన్ పూర్తి చేసి వెంటనే రెండవ దఫా శిక్షణ ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక



కౌంటింగ్ హాలు, పార్లమెంటు సెగ్మెంట్ కు మరొక కౌంటింగ్ హాల్ చొప్పున 12 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా మరొక కౌంటింగ్ హాల్ ను కూడా సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి హాల్ కు 14 టేబుల్ చొప్పున... రౌండ్ల వారీగా అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలను మీడియాకు వెల్లడిస్తామన్నారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 74 టేబుళ్లు, పార్లమెంటుకు 75 టేబుళ్లు.... పోస్టల్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 21 టేబుళ్లు, పార్లమెంటుకు 17 టేబుళ్ల చొప్పున ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఓట్ల లెక్కింపు ఉత్కంఠ ఫలితాల వెల్లడి జూన్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.

కౌంటింగ్ పరిసరాల పరిధిలో ఈనెల 7వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని నలుగురు వ్యక్తులు మించి ఎవరు కూడా గుమికూడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఏ విధంగా పోలింగ్ జరిగిందో అదే రీతిలో కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా రాజకీయ పార్టీలు, ప్రజలు పాటించాల్సిన నియమ నిబంధనలపై వివరించామన్నారు. హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు మినహా ఇతరులెవ్వరికి కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ మరియు 30 పోలీసు ఆక్ట్ అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ కు వచ్చే సిబ్బంది మొబైల్స్, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతించమన్నారు. ఏజెంట్లు ఒక్కసారి కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించిన తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు బయటకు వెళ్లడానికి వీలు లేదని... ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే ముందుగానే వాటికి సంబంధించిన మందులు వెంట తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గాల నుండి వచ్చే ఏజెంట్లు తప్ప మిగిలిన వారిని ఎవరిని అనుమతించమని ఎస్పీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ఊహాజనిత వార్తలను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో వాటికి స్పందించరాదన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు, పోస్టులు పెట్టి ఏదైనా గొడవలకు కారణమైతే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, క్రాకర్స్ (టపాకాయలు) కాల్చటకు అనుమతిలేదన్నారు. టపాసులు మరియు ఇతర పేలుడు పదార్థాలను ఎక్కడ కూడా నిలువ ఉంచుకోకూడదని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ, ఒక అదనపు ఎస్పీ, డి.ఎస్.పి లు -4, సి ఐలు -23, ఎస్సై లు 35, ఏఎస్ఐ/ హెచ్ సి-68, %్రజ%లు-133, హెచ్ జి-101 మంది విదులలో ఉంటారన్నారు. వీరితో పాటు స్పెషల్ పార్టీ, బి ఎస్ ఎఫ్ బలగాలు, ఏ ఆర్ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బంది కూడా విదులలో ఉంటారన్నారు. జిల్లాలోని 75 సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు పికెట్ లు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిదిలో పెట్రోలింగ్ పార్టీలను యు ఆర్ టి స్పెషల్ పార్టీ టీంలను ఏర్పాటు చేసామన్నారు. పార్టీ కార్యాలయాలవద్ద, ప్రదాన పార్టీ అభ్యర్థుల ఇళ్ల వద్ద పోలీసు భద్రతా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వచ్చే మార్గాలలో కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. ఆర్జీఎం, శాంతిరామ్ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల ప్రాంతం మొత్తం కౌంటింగ్ వరకు రెడ్ జోన్ గా ఏర్పాటు చేసి ఆ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్య వ్యక్తులెవరూ డ్రోన్ లను ఎగురవేయరాదని... నిభందనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. కౌంటింగ్ కు హాజరయ్యే అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు చెందిన వాహనాలు ఆర్జీయం హాస్టల్ క్యాంపస్ లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ,నందికొట్కూర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎ ా రి వాహనాలు పార్టీలు వారిగా కేశవరెడ్డి స్కూల్ లో నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. డోన్, బనగానపల్లి నియోజకవర్గాలకు చెందిన టిడిపి పార్టీకి చెందిన వాహనాలు బీసీ వెల్ఫేర్ స్కూల్ లో, డోన్, బనగానపల్లి నియోజకవర్గాలకు చెందిన వైసీపీ పార్టీకి సంబందించిన వాహనాలు ఎస్టీ వెల్ఫేర్ స్కూల్ లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ వివరించారు.

## బేతంచర్ల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ద్రావణం పంపిణీ











ఆంధ్ర ప్రగతి బేతంచర్ల జూన్ 01:
బేతంచర్ల కొత్త బస్టాండ్ నందు నంద్యాల జిల్లా కలెక్టర్ సార్ ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు ఈ సి. నాగసురేంద్ర, రెడ్ క్రాస్ సభ్యులు సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన పాంప్లెట్ ను ఆవిష్కరించి అవగాహన కల్పించి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేస్తూ ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు కాశీ విశ్వనాథ్ ,జయ తేజేశ్వర్ , జయ సాయిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 01:**
నంద్యాల పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ బయటి పేట దగ్గర వెలిసిన వెలసిన శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానం నందు జూన్ 1 వ తేదీ శనివారం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా దేవస్థానం నందు ఉదయం ఐదు గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకము ఉత్సవం మూర్తికి భక్తులచే క్షీరాభిషేకము చేయడం జరిగినది.తరువాత స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ సేవ తదనంతరము, కుంకుమార్చన నైవేద్యము మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది.మధ్యాహ్నము 12 గంటల నుండి దేవస్థానం మరియు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ అన్నదానంలో దాదాపు 500 మంది భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు పానక పన్నేర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి గ్రామోత్సవం సాయంత్రం ఐదు గంటల నుండి పట్టణపు పురవీధుల గుండా ప్రత్యేక అలంకారముతో గ్రామోత్సవం నిర్వహించడం జరిగినది.ఈకార్యక్రమంనకు దేవస్థానం చైర్మన్ శ్రీ చెన్నా వెంకటేశ్వర్లుమరియు ధర్మకర్తల మండలి సభ్యులు.ఈ శ్రీనివాసులు. ఎం జయసుబ్బుడుశ్రీమతి ఎర్రగుంట్ల. లక్ష్మీదేవి శ్రీమతి నల్లబోతుల .విజయలక్ష్మి. శ్రీమతి చిన్న మాతాంగి జమ్మిస్వరి.మరియు కాలంగి లక్ష్మీ గారు దేవస్థానం ప్రధాన అర్చకులు.సుబ్బయ్య శర్మగారు. ఉపార్చకులు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి పూజ కైంకర్యములు అర్చకుల సహాయంతో నిర్వహించ బడినది. స్వామివారిజన్మదిన వేడుకల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారిక్ప పాకటాక



పొందడం మంచి శుభ సూచికమనిదేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి రామాంజనేయ శర్మ. తెలిపారు.మరియు దేవస్థానం సిబ్బంది ఆంజనేయులు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగినది. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామోత్సవమును విజయవంతం చేసినందుకు పోలీస్ శాఖ వారికి దేవస్థానం కార్యనిర్వాణా అధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

## సేవకు ప్రతిరూపం హనుమంతుడు

-ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు.



ఆంధ్ర ప్రగతి మిడుతూరు జూన్ 01:
దేశభక్తికి దైవభక్తికి ప్రతిరూపం హనుమంతుడేనని, నేటి సమాజంలోని యువత హనుమంతుని జీవితాన్ని అధ్యయణం చేయాలని, కార్యసాధకుడికి ఉండవలసిన లక్షణాలన్నీ హనుమంతునిలో కనిపిస్తాయని కర్నూలు జిల్లా ఇస్కాన్ ధర్మ ప్రచారకులు రఘునందన్ సేవక్ దాస్ జీ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, పీరుసాహెబ్ పేట గ్రామంలోని శ్రీ రామాలయం నందు నిర్వహించిన హనుమాన్ జన్మోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా హనుమంతునికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, హనుమాన్ చాలీసా పారాయణం, మాతృమూర్తులందరితో సామూహిక కుంకుమార్చన, గోపూజ, భజనలు, నగర సంకీర్తన, భక్తాదులందరికీ మహాప్రసాద వితరణ చేశారు. భగవద్గీత ప్రచారకులు జయదేవానంద స్వామి భక్తులకు భక్తి తత్వాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పి.చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ధర్మకర్త ఆర్.సోమసుందర రెడ్డి, కమిటీ సభ్యులు ఆర్.చంద్రశేఖర రెడ్డి, ఆర్.పురుషోత్తమ రెడ్డి, ఆర్.నాగేశ్వర రెడ్డి, ఆర్.నాగేశ్వర రెడ్డి, ఆర్.లక్ష్మీ కాంత రెడ్డి, ఇడమకంటి వేణుగోపాల్ రెడ్డి, కె.మధుసూధన్ రెడ్డి,దేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మిడుతూరు భజన మండలితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విజయవాడలో డయేరియా మరణాలపై చంద్రబాబు ఆవేదన

**అమరావతి ఆంధ్ర ప్రగతి జూన్ 1:**
విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీరు సరఫరా కారణంగానే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదని అన్నారు. కలుషిత నీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా టీడీపీ అధినేత ప్రభుత్వాన్ని కోరారు.